18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
సోమవారం | 17 ఫిబ్రవరి 2025 | పేజీలు 9

# మంత్రి నారా లోకేష్ ఘన స్వాగతం

**మహిళలు, కార్యకర్తల్ని ఆప్యాయంగా పలకరించిన మంత్రి నారా లోకేశ్**

**లోకేశ్‌ను కలిసేందుకు భారీ సంఖ్యలో తరలివచ్చిన మహిళలు, కార్యకర్తలు**

**ఎండను సైతం లెక్కచేయకుండా అందరి సమస్యలను ఓపిగ్గా విన్న మంత్రి లోకేష్**

**మహిళల నుంచి అర్జీలు స్వీకరించిన మంత్రి లోకేష్**

**మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మనవడి రిసెప్షన్‌కు బయలుదేరిన మంత్రి లోకేశ్**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కు ఉమ్మడి నెల్లూరు జిల్లా నాయుడుపేట లోని విన్నమాల జాతీయ రహదారి రింగ్ రోడ్డు వద్ద ఘనంగా స్వాగతం లభించింది. వెంకటచలం స్వర్ణ భారత్ ట్రస్ట్‌లో నిర్వహిస్తున్న మాజీ ఉప రాష్ట్రపతి ముప్ప వరపు వెంకయ్య నాయుడు మనుమడి వివాహ రిసెప్షన్ వేడుకలకు హాజరయ్యేందుకు రేణిగుంట విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గన వెళ్తున్న క్రమంలో వినమాల వద్ద ఎమ్మెల్యే డాక్టర్ నెలలో విజయ శ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో

మిగతా 8లో

# జిల్లా వ్యాప్తంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

**కార్డెన్ అండ్ సెర్చ్‌లో భాగంగా 636 వాహనాలు తనిఖీ చేయగా అందులో సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 86 బైకులు 7 ఆటోలు 2 కార్లు సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు**

**శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాలను నిర్మూలించడమే లక్ష్యంగా కార్డెన్ అండ్ సెర్చ్ చేసిన జిల్లా పోలీసులు**

**రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లు, అనుమానితులపై ప్రత్యేక నిఘా పెట్టి తనిఖీలు**

**జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శాంతి భద్రతలను పరిరక్షిస్తూ, అసాంఘిక కార్యకలాపాలను నిర్మూలించడమే లక్ష్యంగా జిల్లా పోలీసులు ఆదివారం తిరుపతి జిల్లా వ్యాప్తంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించారు. పాత నేరస్తులు, రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్లు, అనుమానితుల ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీలు చేసి, సత్ప్రవర్తనతో జీవించాలని కౌన్సిలింగ్ చేశారు. స్థానికులతో సమాజంలో జరిగే నేరాలపై, సైబర్ క్రైమ్, మహిళలపై జరిగే అఘాయిత్యాలు వాటి పర్యవసానాలు, నూతన చట్టాలు, రహదారి భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు, మాదక ద్రవ్యాల దుర్వినియోగం, హెల్మెట్ ధరించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజలు ప్రశాంతంగా జీవిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు, అసాంఘిక దురాచారాలను నిర్మూలించడానికి పోలీస్ వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పాకాల పోలీస్‌స్టేషన్ పరిధిలోని గాంధీనగర్ నందు 45 వాహనాలు తనిఖీ చేశారు. ఏర్పేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని వికృతమాలలో తనిఖీ చేశారు. శ్రీకాళహస్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చల్లపాలెం బీసీ కాలనీ నందు 30 వాహనములు తనిఖీ చేయగా అందులో 10 బైకులు 3ఆటోలు సీజ్ చేశారు. గూడూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గాంధీ నగర్ దండోరా కాలనీ 50 వాహనాలు తనిఖీ చేయగా 04 బైక్ లు సీజ్ చేశారు. వెంకటగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని హౌసెస్ జగనన్న కాలనీ వద్ద 120 వాహనాలు తనిఖీ చేసి 25 బైకులు 03 ఆటోలు 01 కారు సీజ్ చేశారు. కోట పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్యామ సుందర పురం వద్ద 80 వాహనములు తనిఖీ

మిగతా 2లో

## నేడు తిరుపతికి రానున్న సీఎం చంద్రబాబు నాయుడు

వివరాలు 7లో



# మమ్మల్ని అడిగేదెవరు.. ఆపేదెవరు ?



**పాకాల మండలంలో చెరువులు కబ్జా**

**యదేచ్ఛంగా చెరువులో మట్టి తవ్వకాలు**

**కన్నెత్తి చూడని ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలంలో చెరువులు కబ్జా అవుతున్నాయి, కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు తమ వెంచర్లకు స్థానిక నాయకుల అండతో రెచ్చిపోయి చెరువులు కబ్జా చేసి చెరువులో మట్టిని యంత్రాల సహాయంతో మమ్మల్ని అడిగేది ఎవరు ఆపేదెవరు అన్నట్లు యథేచ్ఛంగా మట్టిని తరలిస్తున్నారు. ఇంత తతాంగం జరుగుతున్న ఇటు ఇరిగేషన్ అధికారులు గానీ అటు రెవెన్యూ అధికారులు కానీ నిమ్మకు నీరుతున్నట్లు వ్యవహరిస్తున్నారు. పాకాల మండలంలోని నెంద్రగుంట పాకాల మధ్యలో రైల్వేగేట్ సమీపంలో ఓ వ్యక్తి వేస్తున్న వెంచర్‌కి పక్కనే ఆనుకుని ఉన్న దిగువ వడ్డీ (దిగువ కుంట) చెరువు నుండి చెరువు మట్టిని యంత్రాల ద్వారా పెద్ద ఎత్తున యదేచ్ఛంగా తరలిస్తున్న ఒక్క అధికారి కూడా అటువైపు కన్నెత్తి చూడలేదు. అదేవిధంగా ఇరంగారి పల్లి పరిధిలో రోడ్డు కు అనుకుని ఉన్న

మిగతా 2లో



ఉప్పరపల్లి పంచాయతీ కర్ణం చెరువులో నుండి మట్టిని తీసి తరలిస్తున్న దృశ్యం

# సరమట్లపల్లె వద్ద రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పలమనేరు నియోజకవర్గం గంగవరం మండ లం సరమట్లపల్లె గ్రామం వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పెద్దపంజాణి మండలం శివాడి గ్రామానికి చెందిన ప్రదీప్(30) గంగవరం మండలం నాలుగు రోడ్ల నుంచి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా హిమాచల్ ప్రదేశ్ కు చెందిన ఉమేష్ గురుంగ్ (30) తన బావమరిది అరుణ్ గురుంగ్‌తో కలసి పుంగనూరు నుంచి ద్విచక్ర వాహనంపై ఎదురుగా వస్తూ సరమట్ల పల్లి గ్రామ సమీపంలో ఎదురెదురుగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ప్రదీప్, ఉమేష్ గురుంగ్‌లు తీవ్రంగా గాయపడి అక్కడి కక్కడే మృతి చెందారు. అరుణ్ గురుంగ్ తీవ్రంగా గాయ పడ్డాడు. దీంతో స్థానికులు సమాచారంతో పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి ప్రమాద బాధితులను తరలించారు. కుటుంబీకులను పరామర్శించిన ఎమ్మెల్యే ఆదివారం సాయంత్రం ఈ విషయం తెలుసుకున్న పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని ఘటనపై ఆరా తీశారు. ఆయనతో పాటు స్థానిక టిడిపి నేతలు ఆసుపత్రి కమిటీ సభ్యులు ఉన్నారు.





# శ్రీకాళహస్తీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తాం

**సామాన్య భక్తులకు పెద్దపీట**

**హోం మంత్రి వి.అనిత, ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తామని. బ్రహ్మోత్సవాలకు సంబంధించి ప్రణాళికతో ముందుకు పోతున్నామని తెలిపారు. సామాన్య భక్తులకు రెండు కులైన్లు ఏర్పాటు చేసి దర్శనం తొందరగా అయ్యే విధంగా చేస్తామని తెలిపారు. శివరాత్రి మొదటి రోజు నుండి చివరి రోజు వరకు దేవస్థానానికి వచ్చే భక్తులకు మజ్జిగ. బిస్కట్, పాలు, వాటర్ బాటిల్, ప్రసాదం అందిస్తామన్నారు. శివరాత్రి సందర్భంగా మహిళా భక్తులకు పసుపు కుంకుమ, జాకెట్ ఉచితంగా అందిస్తామన్నారు. రూ.50లు టిక్కెట్టు పూర్తిగా రద్దు చేశామన్నారు. దేవస్థానంలో పార్టీలు దిప్పే పరిస్థితి లేదన్నారు. ప్రతి ఒక్కరికి ఇచ్చిన పాసు దర్శనమైన వెంటనే ఇచ్చినపాసు తిరిగి తీసుకుంటామన్నారు. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ

మిగతా 2లో

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం

### చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు



**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలోని స్థానిక ఏఆర్ పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం సోమ వారం నిర్వహించనున్నట్లు ఎస్పీ మణికంఠ చందోలు ఓ ప్రకటనలో తెలియజేశారు. కావున జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలు ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదికలో తమ సమస్యలను తెలియజేసి పరిష్కారం పొందవలసిందిగా జిల్లా ఎస్పీ సూచించారు.

## శ్రీకాళహస్తి బ్రహ్మోత్సవాలకు హీరో ప్రభాస్‌కు ఆహ్వానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలని యంగ్ అండ్ డైనమిక్ హీరో రెబల్ స్టార్ ప్రభాస్‌ని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి శనివారం కలిశారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు, గుడిమల్లం బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోరారు. శివయ్య బ్రహ్మోత్సవాలు ఆహ్వానం పత్రికను అందించారు.

## మమ్మల్ని అడిగేదెవరు.. ఆపేదెవరు ?

(మొదటిపేజీ తరువాయి)

పోలారపుకుంట పూడ్చి వేస్తున్న పట్టించుకోని అధికారులు. పాకాల మండలం ఉప్పరపల్లి పంచాయతీలో కర్ణంచెరువులో శనివారం కొంత మంది యంత్రాలతో చెరువులో తొవ్వి భారీ వాహనాలతో మట్టిని తరలిస్తున్న రెవెన్యూ అధికారులు కానీ ఇరిగేషన్ అధికారులు కానీ ఏ మాత్రం పట్టించుకోలేదు.



యదేచ్ఛంగా పాకాల మండలంలో చెరువులు కబ్జా చేసి చెరువులో ఉన్న మట్టిని యంత్రాల ద్వారా పెద్ద ఎత్తున వెంచర్లకు, వివిధ రకాలుగా తరలిస్తున్నారు. వెంటనే జిల్లా అధికారులు స్పందించి పాకాల మండలంలో జరుగుతున్న చెరువుల కబ్జాపై విచారించి, కబ్జాదారులపై తగు చర్యలు తీసుకోని చెరువులను పరిరక్షించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.




## జిల్లా వ్యాప్తంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

(మొదటిపేజీ తరువాయి)

చేసి 7 బైకులు 1 కారు సీజ్ చేయడం జరిగింది. సులూరుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని సూళ్లూరు కాలనీ సులూరుపేట టౌన్ నందు 20 వాహనములు తనిఖీ చేయగా అందులో 11 బైకులను సీజ్ చేయడం జరిగింది. నాగలాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గల జగనన్న కాలనీ నందు 15 వాహనములు తనిఖీ చేయగా అందులో 3 బైకులు 01 కారును సీజ్ చేయడం జరిగింది. పుత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఆర్టీసీ కాలనీ, బీడీ కాలనీ, పుత్తూరు టౌన్ నందు 250 వాహనములు తనిఖీ చేయగా 22 బైకులు సీజ్ చేయడం జరిగింది. అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గల రాఘవేంద్ర నగర్, జీవకోన నందు 26 వాహనములు తనిఖీ చేయగా 4 బైకులు సీజ్ చేయడం జరిగింది. అనంతరం స్థానికులతో సమావేశమై స్థానిక సమస్యల గురించి తెలుసుకున్నారు. సమాజంలో అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 80999 99977 కు లేదా డైల్ 100 కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో గూడూరు సబ్ డివిజన్ గీతాకుమారి డి.ఎస్.పి, నాయుడుపేట సబ్ డివిషన్ చెంచు బాబు డీఎస్పీ, చంద్రగిరి, రేణిగుంట, శ్రీకాళహస్తి, పుత్తూరు, తిరుపతి సబ్ డివిజన్ల సీఐలు, ఎస్సైలు, పోలీస్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.





## శ్రీకాళహస్తీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తాం



(మొదటిపేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకాళహస్తీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలుకు వస్తున్నారని తెలిపారు. మహాశివరాత్రి ఉత్సవాలకు శ్రీకాళహస్తి పట్టణం మొత్తం సుందరీకరణ పనులు చేపట్టామని తెలిపారు. స్వర్ణముఖి నదిని వారం రోజుల్లో ప్లాస్టిక్ రహిత నదిగా తయారు చేసేమని తెలిపారు. గత వైయస్సార్ పార్టీ ప్రభుత్వంలో మహాశివరాత్రి ఉత్సవాలలో దిగ మింగింది ఎక్కువ. చేసింది తక్కువ అని తెలిపారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహా శివరాత్రి ఉత్సవాలు దేశం నలుమూలల ప్రచారం కావడానికి. దేవస్థానం అధికారులు. నేను కర్ణాటక ఢిల్లీ తమిళనాడు తెలంగాణ రాష్ట్రాలలో కేంద్ర మంత్రులు. ముఖ్యమంత్రిలు. సినిమా యాక్టర్లను కలవడం జరిగిందని తెలిపారు. ఒకరు వస్తామని చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు. పోలీస్ సిబ్బంది మున్సిపాలిటీ అధికారులు పాల్గొన్నారు. శివయ్య సేవలో హోం శాఖ మంత్రి అనిత. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు ఆంధ్రప్రదేశ్ హోం శాఖ మంత్రి దొంగలపూడి అనిత స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వారికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి. టి.బాపిరెడ్డి దర్శనం ఏర్పాట్లు చేశారు. దేవస్థానంలో క్యూ లైన్లు. ఏర్పాట్లు పరిశీలించారు.



## విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ వినతి పత్రం పశువైద్య విద్యార్థులు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం తిరుపతి విద్యార్థుల నిరవధిక సమ్మెకు ఆదివారంతో 14వ రోజుకు చేరుకుంది. రిలే నిరాహార దీక్ష ఇందులో భాగంగా శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం తిరుపతి నుండి సుమారు 300 మంది విద్యార్థులు, ఎలైట్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ మరియు టీడీపీ అధికార రాష్ట్రప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం మద్దతుతో ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారిని తిరుపతి విమానాశ్రయంలో కలిసి, తమ స్టైపెండ్ పెంపు కోసం ప్రభుత్వాన్ని కోరారు విద్యార్థులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, తమ స్టైపెండ్‌ను ఇతర వైద్య కోర్సులతో సమానంగా పెంచాలని ఎందుకంటే వారి పాత్ర ఈ సమాజానికి ఎంతో ముఖ్యమని వివరించారు. ఈ సమస్యపై స్పందించిన మంత్రి నారా లోకేష్ మంత్రి అచ్చం నాయుడుతో ఈ అంశాన్ని చర్చించి త్వరలో జరిగే కేబినెట్ సమావేశంలో ఈ అంశాన్ని ప్రస్తావించి వీరికి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఆయన మంచి స్పందనకు విద్యార్థులు ఎంతో సంతోషంగా ఉన్నారు. ఉదయం నారా లోకేష్ అభిమానులు పెద్ద ఎత్తున రావడంతో అలాగే ఆయన షెడ్యూల్ సరిగా కుదరక మళ్ళీ విద్యార్థులు సాయంత్రం దాకా ఆయన కోసం విమానాశ్రయంలోనే వీక్షించారు కాగా మళ్లీ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల పట్ల ఎంతో సానుకూల భావంతో స్పందించారు. మంత్రి సానుకూల స్పందనతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యమ్ తన బిజీ షెడ్యూల్‌ను దృష్టిలో ఉంచుకుంటూ కూడా విద్యార్థుల సంక్షేమం కోసం చాలా సమయాన్ని, శ్రమను వెచ్చించారు. ఆయన తన నెల్లూరు పర్యటనను రద్దు చేసి, విద్యార్థుల ప్రయోజనాల కోసం ఈ సమావేశం నిర్వహించడానికి పూర్తిగా తన సమయాన్ని అంకితం చేశారు ఈ కృషికి విద్యార్థులు ఎంతో కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు డాక్టర్ బాల సుబ్రమణ్యమ్ మహానుభావం వల్ల మాత్రమే ఈ సమస్య పరిష్కారం దిశగా ముందడుగు వేసిందని అభిప్రాయపడగా, వారు తన శక్తి మేరకు ఈ సమస్య పరిష్కారంలో మద్దతుగా నిలవడానికి నిరంతరంగా కృషి చేస్తారని తెలిపారు. ధన్యవాదాలు,నారా లోకేష్ నాయకత్వాన ఈ సమస్య పరిష్కార మార్గం దొరుకుతుందన్న నమ్మకంతో వెంకటేశ్వర పశు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు



# టీడీపీ నేత భౌతికకాయానికి ఎమ్మెల్యే నివాళి

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని సిరునంబదూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నేత కాణిక్ రాజ్ (42) గుండె పోటుతో మరణించారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆదివారం మధ్యాహ్నం మృతుని స్వగ్రామమైన సిరునంబదూరు కు చేరుకొని కాణిక్ రాజ్ భౌతికకాయానికి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ, ప్రభుత్వం అండగా ఉంటుం దని భరోసా కల్పించి, తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నియోజకవర్గ నిరుద్యోగ యువతకు సదవకాశం

**గూడూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రాంగణ ఎంపికను సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్ కుమార్ కోరారు. ఈనెల 21న గూడూరు పట్టణంలోని డిఆర్డబ్ల్యు కళాశాల నందు మెగా జాబ్ మేళా జరుగుతుందన్నారు. ఈ జాబ్ మేళా నందు 4 ప్రముఖ కంపెనీలు (ఇంటెల్, వీల్ ఇండియా, బ్లస్టర్ క్లైమాక్, గ్రీన్ టెక్) 230 మందికి అవకాశం కల్పిస్తారన్నారు. అభ్యర్థులు 18-30 సంవత్స రాల మధ్యలో ఉండాలని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువత ఈ జాబ్ మేళా అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు.



# మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు మాజీ ఎమ్మెల్సీ దంపతులకు ఆహ్వానం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** నాగలాపురం మండలం సురుటపల్లి శ్రీ పల్లికొండేశ్వర స్వామి ఆలయంలో జరుగు మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలకు మాజీ ఎమ్మెల్సీ కందేరి జయచంద్ర నాయుడు దంపతులకు ఆహ్వానం పలికారు. ఈ ఆలయంలో ప్రతి ఏటా జరిగే మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు మాజీ ఎమ్మెల్సీ జయచంద్ర నాయుడు కుటుంబం ఉభయదారుగా వ్యవహ రించే పల్లకి సేవతోనే ప్రారంభం కావడం విశేషం. ఈ క్రమంలో ఆలయ అర్చకులు ఆది వారం పిచ్చాటూరు మండలం గోవర్ధనగిరి లోని మాజీ ఎమ్మెల్సీ స్వగృహానికి చేరుకుని శ్రీ కందేరి జయచంద్ర నాయుడు, శ్రీమతి కందేరి విష్ణు కుమారి దంపతులతో పాటు ఆయన తనయులు కందేరి కళ్యాణ్ చక్రవర్తిలను ఆశీర్వదించి, బ్రహ్మోత్సవాలకు సాదరంగా ఆహ్వానించారు. తన కుటుంబానికి ఆ పరమేశ్వరునికి సేవచేసే మహద్భాగ్యం కలగడం తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్సీ వెల్లడించారు.



# రెండవ పట్టణ పరిధిలో కార్డెన్ సెర్చ్

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు 2వ పట్టణ పరిధిలోని దండోరా కాలనీలో డిఎస్పీ గీతాకుమారి ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ చేశారు. ఈ తనిఖీ లో భాగంగా 80గృహాలు చెక్ చేయగా అనుమానాస్పదం గా ఎవరూ లేరని తెలిపారు. ఆ ప్రాంతంలోని ప్రజలకు ఎవరైనా అనుమానాస్ప దంగా కనపడిన, గంజాయి సంబందించిన సమా చారం వున్నా వెంటనే పోలీస్‌లకి సమాచారం అందించాలని డిఎస్పీ తెలిపారు. సరైన పత్రాలు లేని 5 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేయడం జరిగిందన్నారు. ఈ సెర్చ్ ఆపరేషన్‌లో సిఐ శ్రీనివాస్ ఎస్ఐలు గోపాల్, తిరుపతి రావు, మనోజ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



# వేణుగోపాల్ స్వామి ఆలయాన్ని దర్శించుకున్న ఆర్డీఓ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయాన్ని ఆర్డిఓ మోహన్ కుమార్ ఆదివారం దర్శించుకున్నారు. ఆయన ఆలయానికి చేరుకు న్న వెంటనే స్వాగతం పలి కారు. అనంతరం స్వామిని దర్శించుకున్న తీర్థప్రసాదాలు అంద జేసి ఆయన్ను ఘనం గా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సురేష్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.



# జేవీవీ ఆధ్వర్యంలో వికలాంగులకు కూరగాయలు పంపిణీ

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగుల భవనంలో జేవీవీ సభ్యులు సుబ్బా రావు, ఆనంద్ దాతృత్వంలో దివ్యాంగులకు కూరగాయలు, గుడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కొండాగుంట హెడ్మాస్టర్ కోటేశ్వరరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. కోటేశ్వరరావు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక వారు మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం చాలా అభినంద నీయమని, జవీవీ సభ్యులు అయిన సుబ్బారావు, ఆనంద ఈ ప్రోగ్రాం కి దాతలు అయినందుకు అభినందిస్తున్నానని గత 11 సంవత్సరా లుగా ప్రభుత్వ హాస్పిటల్‌లో గర్భిణీలకు భోజనాలు, రెండు సంవత్స రాల నుండి వికలాంగులకు కూరగాయలు, గుడ్లు పంపిణీ చేయడం చాలా గొప్ప విషయమని. జేవీవీ సభ్యులందరినీ అభినందిస్తున్నానని తెలిపారు.రాబోయే కార్యక్రమాల్లో నేను కూడా జేవీవీ వారికి సహక రిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జవీవి అధ్యక్షుడు వేగూరు రాజేంద్రప్రసాద్, సుబ్బారావు, ఆనంద్, నాగరాజు, చెంచు నారాయణ, పురుషోత్తమరావు, ఇబ్రహీం, రజినికాంత్, సుమన్ రెడ్డి, సురేష్, మాముడూరు రాధయ్య, విశ్రాంత ఉద్యోగి పురుషోత్తమరావు, జానా సుధీర్ తదితరులు పాల్గొన్నారు.





# గుండెజబ్బులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:**

గూడూరు అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియం నందు వాకర్స్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో కిమ్స్ (బొల్లినేని) హాస్పిటల్ ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ నాగరాజు స్టేడియంలోని వాకర్స్ అందరికీ గుండెజబ్బుల జాగ్రత్తలపై తగు సూచనలు సలహాలు ఇచ్చారు. గుండె నొప్పి వచ్చినపుడు చాతి మీద ఎలా ప్రెస్ చెయ్యాలి ఎంత సేపు చేయాలి అనేది డెమో ద్వారా చూపించారు. డైట్ ఎలా తీసుకోవాలి, ఎలాంటి ఆయిల్ వాడాలి, ప్రతి రోజూ వాకింగ్ చాలా అవసరమని, శరీరానికి వ్యాయామం రోజూ చేయడం ద్వారా గుండె నొప్పి కొంతవరకు నివారించవచ్చు అని చెప్పారు. వయసుతో సంబంధం లేకుండా గుండె జబ్బులు వస్తున్నాయని డాక్టర్ సలహా మేరకు అవసరమైన పరీక్షలు చేయించుకొని నివారించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్లు రమణయ్య, కే.వి.హాస్పిటల్ డాక్టర్ త్రివిక్రమ్, డాక్టర్ ప్రకాష్ వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేగూరు రాజేంద్రప్రసాద్, వసంత్, శర్మ, నిమ్మకాయల రవి, సేగు వెంకటేశ్వర్లు, భాషా, బొడ్డు కృష్ణయ్య, సురేష్, టీచర్ ఈతముక్కల రమణయ్య, రాజేంద్ర, రిటైర్డ్ ఆర్ఐ దాసు, వాకర్స్ అందరూ కూడా పాల్గొన్నారు.

# నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో నూతన కోర్సులు

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాల లో ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ డిజైన్, ఫ్యాబ్రికేషన్ పై వాల్యుయాడెడ్ కోర్సు 10-02-25 నుంచీ 14-02-25 వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 270 మందీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా ఆర్.వికాస్ రెడ్డి విచ్చేసారు పిసిబి డిజైన్, ఫాబ్రికేషన్‌పై మాట్లాడుతు ఈ కోర్సు ఔత్సాహిక ఎలక్ట్రానిక్స్‌నిపుణులు,ఇంజనీర్లు, అభిరుచి గలవారికి అధిక-నాణ్యతలను రూపొందించడానికి, రూపొందించడానికి అవ సరమైన జ్ఞానం, నైపుణ్యాలను సమకూర్చడానికి రూపొందించబడింది. ఆధు నిక ఎలక్ట్రానిక్స్కు వెన్నెముక, ఈ రంగంలో నైపుణ్యం కలిగిన నిపుణుల కోసం డిమాండ్ నిరంతరం పెరుగుతోంది. ఈ కోర్సు స్కీమాటిక్ క్యాప్చర్ మరియు లేఅవుట్ డిజైన్ నుండి తయారీ ప్రక్రియలు, అసెంబ్లీ టెక్నిక్ల వరకు డిజైన్, ఫ్యాబ్రికేషన్ యొక్క అన్ని అంశాలను కవర్ చేస్తుంది. పాల్గొనేవారు పరిశ్రమ-ప్రామాణికకి క్యాడెడ్ సాఫ్ట్‌వేర్ ఉపయోగించి ప్రయోగాత్మక అనుభవాన్ని పొందుతారు. డిజైన్ సూత్రాలు, ఉత్తమ అభ్యాసాలడెప్త్ కవరేజ్పరిశ్రమ-ప్రామాణిక సాఫ్ట్వేర్తో హ్యాండ్-ఆన్ అనుభవంఎచింగ్, డ్రిల్లింగ్, అసెంబ్లీతో సహా ఫాబ్రికేషన్ ప్రక్రియల యొక్క వివరణాత్మక అన్వేషణకాంపోనెంట్ ప్లేస్మెంట్, టంకం, టెస్టింగ్పై ప్రాక్టికల్ శిక్షణఫీల్డ్‌లో అనుభవజ్ఞులైన నిపుణుల నుండి నిపుణుల సూచనఅత్యాధునిక సౌకర్యాలు. పరికరాలకు ప్రాముఖ్యత. ఈ కార్యక్రమం నందు పాల్గొన్న ఇసిఇ విభాగాధిపతి డా. వై.నీరజ మాట్లాడు తూ ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న సాంకేతిక ప్రపంచంలో విజయం సాధించడానికి వ్యక్తులను శక్తివంతం చేసే అధిక-నాణ్యత విద్య, శిక్షణా కార్యక్రమాలను అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము అని తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డా.వి.రవిప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డా. జెవి.భాస్కర్, ఈవెంట్ కో ఆర్డినేటర్ డా. బి.మాల కొండారెడ్డి ఈ ఈవెంట్ గురించి విద్యార్థులకు మరికొన్ని విషయాల గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



# పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:**

సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ సిఆర్.రెడ్డి ఆసరా. కింద డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం డాక్టర్ సి జనార్ధన్ రెడ్డి, డాక్టర్ సి.రోహిణి దాతృత్వంతో 20 మంది నిరు పేదలకు సరుకులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బండి ధనంజయ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ సి ఆర్ రెడ్డి పేరు మీద గత 4 సంవత్సరాలుగా ప్రతినెలా క్రమం తప్పకుండా మూడవ ఆదివారం నెలకు సరిపడా పరిసరకులు పంపిణీ చేస్తే కార్యక్రమం చాలా గొప్పదని సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నా నని తెలిపారు.ప్రజేంద్ర రెడ్డి మాట్లాడుతూ రాజ పోషకులు గా డాక్టర్ జనార్దన్ రెడ్డి సంఘ ఉపాధ్యక్షు లుగా డాక్టర్ సి రోహిణి సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం అభివృద్ధికి ఎంతో తోడ్ప డ్డారని, డాక్టర్ సిఆర్ రెడ్డి ఆసరా సంఘంలో ఎన్నో సేవా కార్యక్రమాలకు నాంది అని సూపర్ రెడ్డి సెక్షన్ సంఘంలో మొట్టమొదటి సేవా కార్యక్రమం వీరే ప్రారంభించారని అందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నా రు. ఈ కార్యక్రమంలో జైపాల్ రెడ్డి, హరి నాథ్ రెడ్డి, కిషోర్ రెడ్డి పాల్గొన్నారు.



# అంగన్వాడి వర్కర్ల ధర్నాను జయప్రదం చేయండి

**గూడూరు, మేజర్‌న్యూస్:**

గూడూరులోని ఐ.సి.డి.ఎస్. కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తల ధర్నాను విజయవంతం చేయాలని సిఐటియు నాయకులు కోరారు. సోమ వారం ఉదయం దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలపై రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ధర్నా నిర్వహిస్తున్నామని అంగన్‌వాడీ సీఐటీయు నాయకులు ప్రభావతి, ఇంద్రావతిలు పిలుపునివ్వడం జరిగింది. గూడూరు, చిల్లకూరు మండ లాల అంగన్వాడి వర్కర్స్, మినీ వర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.



# కుటుంబ వ్యవస్థకు పెళ్లి ఒక పట్టుకొమ్మ

## – ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య, తిరుపతి బ్రాహ్మణ సమాజం సంయుక్తంగా రాష్ట్ర స్థాయి బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం బైరాగిపట్టెడ లోని శ్రీ వైఖానస కళ్యాణ వేదికలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొని పూజలు నిర్వహించారు.బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ వేదికలో రిజిస్టర్ చేసుకున్న వారి వివరాల పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. కుటుంబ వ్యవస్థకు పెళ్లి ఒక పట్టుకొమ్మ అని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. సనాతన ధర్మాన్ని ఆచరించే బ్రాహ్మణలు ఆధునిక కాలానికి తగ్గట్టు వధూవరుల వివాహ పరిచయ వేదిక ఏర్పాటు చేసుకుని తమ అభిరుచులకు తగిన వధూవరులను ఎంచుకోవడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు నాగరాజు వెంకటరామరాజు, కార్యదర్శి వాసుదేవరావు, తిరుపతి బ్రాహ్మణ సమాజం అధ్యక్షులు భీమాస్ బాలాజీ, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అజయ్ కుమార్, కోశాధికారి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఇది ప్రజల ప్రభుత్వం..



## వాట్సాప్‌లో సమస్య చెప్పిన వెంటనే పరిష్కారం..

## ఎమ్మెల్యే డాక్టర్ థామస్

## – ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో అవినీతికి అరాచకాలకు ఉండవు...

**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** ఇది ప్రజల ప్రభుత్వం ప్రజల అభివృద్ధి కోరే ప్రభుత్వం ప్రజలకు ఏ అవసరము వచ్చిన వాట్సాప్‌లో సమస్య తెలియజేసిన వెంటనే పరిష్కరిస్తాను అని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు ఆదివారం ఎస్ఆర్ పురం మండలం పుల్లూరు గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ప్రభుత్వ విప్ అయిన తర్వాత జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కు ఘనంగా సన్మాన కార్యక్రమం పుల్లూరు సర్పంచ్ భవ్య పవన్ మండల అధ్యక్షుడు చిరంజీవి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లాడుతూ ఎన్ డి ఏ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఎనిమిది నెలల క్రితం గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో ప్రజలకు ఏ సమస్య ఉన్నా నా వాట్సాప్ నంబర్ కు మీ సమస్య తెలియజేస్తే వాటిని వెంటనే పరిష్కరిస్తానని చెప్పింది నేనే ఇప్పుడు ఎన్డీఏ ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాట్సాప్ గవర్నెన్స్ తీసుకువచ్చారు అన్నారు అలాగే అధికారంలోకి వచ్చిన వెంటనే పేపర్ మీదే పెన్ను మీదే అనే సిద్ధాంతంతో ఎక్కడ ఏ సమస్యకు అర్జీలు తీసుకువచ్చిన వెంటనే సంతకాలు పెట్టి వారి సమస్యను పరిష్కరిస్తున్న.. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో ఎక్కడ చూసినా కొండలు గుట్టలు చెరుకు తోట మామిడి పంటలే మన నియోజకవర్గంలో ఒక సిటీ లాగా ఎక్కడ లేదు అందుకోసం మన నియోజకవర్గంలో రెండు పరిశ్రమలు తీసుకువస్తాను యువతకు ఉపాధి కల్పిస్తాం, గ్రామాల్లో సిసి రోడ్లు డ్రైనేజీ రోడ్లు అన్ని పనులు పూర్తి చేస్తాము అలాగే పుల్లూరు క్రాస్ రోడ్ నుంచి పుల్లూరు వరకు డబుల్ రోడ్డు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుండయ్య నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ యుగంధర్ జనసేన పార్టీ యువ నాయకుడు సుమన్ జనసేన నాయకులు రాఘవ ఎమ్మెల్యే పి ఎ లు చంద్రశేఖర్ దాము లోకేష్ అనిల్ మాజీ సర్పంచ్ కుప్పయ్య ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ టిడిపి నాయకులు మహబూబ్ బాషా వెంకటేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కె.ఆర్ పురంలో ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి



**పలమనేరు, మేజర్‌న్యూస్:** బెంగళూరు నగరంలోని కె ఆర్ పురంలో ఏర్పాటుచేసిన శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలను తిలకించడానికి పలమనేరు నుండి ఒక ఆర్టీసీ బస్సులో బలిజ అభ్యుదయ సేవా సంఘం సభ్యులు, కులస్తులు అందరూ కలసి ఆదివారం ఉదయం శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద నుండి పూజలు నిర్వహించిన అనంతరం బెంగళూరు నగరంలోని కె.ఆర్ పురం వద్ద శ్రీకృష్ణదేవరాయల 555వ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సుధాకర్, బాస్ అధ్యక్షులు రూపేష్, డాక్టర్ ఆకుల గజేంద్ర ప్రసాద్, కిరణ్, పిజెసి బాబు, జిల్లేడు అరుణ్ కుమార్, పూల చైతన్య మోహన్, దైవప్రసాద్, సోమ శేఖర్ నాయుడు, గాజుల చంద్ర, కోటి, సుదర్శన్ బాలాజీ, లక్ష్మీపతి, పుష్పాల వెంకటేశ్వర్లు, శంకరన్న, గణేష్, సెందిల్, చంద్ర, సుబ్బ నాగయ్య, దొరస్వామి, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్‌కు శివయ్య బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మంత్రి నారా లోకేష్ నెల్లూరు పర్యటనలో భాగంగా రేణిగుంట విమానాశ్రయంనకు విచ్చేశారు. వారికి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. నారా లోకేష్‌కు శ్రీ కాళహస్తీశ్వర స్వామి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు గుడిమల్లం బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని బ్రహ్మోత్సవాలు ఆహ్వాన పత్రిక అందించారు.



# అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

## – రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల అసోసియేషన్ చిత్తూరు జిల్లా ఛైర్మన్ పి.భి.బాలసుబ్రమణ్యం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల అసోసియేషన్, జిల్లా ఛైర్మన్ పి.భి.బాలసుబ్రమణ్యం, గౌరవ అధ్యక్షులు గంజి.రామమూర్తి, కోశాధికారి రెడ్డి గోపాల్ కోరారు. ఆదివారం చిత్తూరు జిల్లా రెవెన్యూ భవన్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సొసైటీస్ అయినప్పటికీ రాష్ట్రంలో మెప్మా ,సెర్ప్ లలో నిధులు నిర్వహించే ఉద్యోగులకు అప్పటి ప్రభుత్వం హెచ్ ఆర్ పాలసీ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించిందని ప్రస్తుతం అందరూ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కీలక ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్నారని వారికి భద్రత లేని కారణంగా అనేక ఇక్కట్లు పడుతున్నారని తెలుపుతూ అందరికీ హెచ్ఆర్ పాలసీ అమలు చేసి ఉద్యోగ భద్రతతో పాటు, భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇటీవల మంత్రివర్గం సమావేశంలో ఆప్కాస రద్దు పై వస్తున్న ప్రకటనలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలుపుతూ ప్రభుత్వం మరల ప్రైవేటు ఏజెన్సీల దోపిడీకి గురి అయ్యేటట్లుగా ఔట్సోర్సింగ్ ఉద్యోగులను బయటకు నెట్ట వద్దని తెలుపుతూ మెరుగైన విధానాన్ని తీసుకుని వచ్చి ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలని, అలాగే ఆప్కాస్ రద్దు పై వస్తున్న ప్రకటనలను ప్రభుత్వం ఖండిస్తూ పత్రిక ప్రకటన విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కశాధికారి రెడ్డిగోపాల్ హేమలత, ఐసిడిఎస్ , ఆర్గనేజింగ్ సెక్రటరీలు సురేష్ కుమార్, సిపిఓ ఉమాపతి, ఆర్డబ్ల్యూఎస్, ముఖేష్, ధనంజయులు హౌసింగ్ తదితరులు పాల్గొన్నారు.



# తిరుపతి నగరాన్ని సుందరంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం

## - కమిషనర్ ఎన్.మౌర్య




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిరుపతి నగరాన్ని సుందరంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. నగరంలోని స్కావెంజర్స్ కాలనీలో జరుగుతున్న పారిశుధ్య, సుందరీకరణ పనులను ఆదివారం మధ్యాహ్నం కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తిరుపతి నగరాన్ని సుందరంగా, పరిశుభ్రంగా ఉంచేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఇటీవల వార్డుల్లో తనిఖీల్లో భాగంగా స్కావెంజర్స్ కాలని పరిశీలించాలని అన్నారు. అక్కడి ప్రజల వద్ద సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా అన్ని ఇండ్లకు అందమైన చిత్రాలని వేయిస్తున్నామని అన్నారు. అలాగే డ్రెయినేజీ కాలువలు సరిగా లేవని, త్రాగునీరు సకాలంలో సరఫరా చేయించాలని కోరారని అన్నారు. డ్రైనేజీ కాలువల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని అన్నారు. స్కావెంజర్స్ కాలని ని ఒక అందమైన కాలనీగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. అలాగే నగరంలో కూడా పలు ప్రాంతాల్లో సుందరీకరణ పనులు చేస్తున్నామని, ప్రజల నుండి వచ్చిన పిర్యాదులను పరిశీలించి పరిష్కరిస్తున్నామని అన్నారు. తాము చేసే పనులకు ప్రజలు కూడా సహకరిస్తే నగరాన్ని మరింత సుందరంగా, పరిశుభ్రంగా మార్చేందుకు వీలుంటుందని అన్నారు. ప్రజల సహకారంతో స్వచ్ఛ సర్వేక్షన్ లో ఉత్తమ ఫలితాలు సాధిస్తామని అన్నారు. కమిషనర్ వెంట డి.ఈ. రాజు, తదితరులు ఉన్నారు.



## మార్చి 09 నుండి 13వ తేదీ వరకు

# శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు మార్చి 09 నుండి 13వ తేదీ వరకు జరుగనున్నాయి. రాత్రి 7 నుండి 8 గంటల వరకు పుష్కరిణిలో స్వామి, అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు. తెప్పోత్సవాల్లో తొలిరోజు మార్చి 09న శ్రీ సీతలక్ష్మణ ఆంజనేయ సమేతంగా శ్రీరామచంద్రమూర్తి తెప్పలపై పుష్కరిణిలో మూడు చుట్లు తిరిగి భక్తులకు కనువిందు చేస్తారు. రెండవ రోజు మార్చి 10న రుక్మిణీ సమేతంగా శ్రీకృష్ణస్వామి తెప్పలపై మూడుసార్లు విహరిస్తారు. మూడవరోజు మార్చి 11న శ్రీభూ సమేతంగా మలయప్పస్వామివారు మూడుసార్లు పుష్కరిణిలో చుట్టి భక్తులను అనుగ్రహిస్తారు. ఇదేవిధంగా శ్రీమలయప్పస్వామివారు నాలుగో రోజు మార్చి 12న ఐదుసార్లు, చివరి రోజు మార్చి 13వ తేదీ ఏడుసార్లు తెప్పపై పుష్కరిణిలో విహరించి భక్తులను కటాక్షిస్తారు.

**ఆర్జిత సేవలు రద్దు:** తెప్పోత్సవాల కారణంగా మార్చి 09, 10వ తేదీల్లో సహస్రదీపాలంకార సేవ, మార్చి 11, 12, 13వ తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

# ముగిసిన స్నేక్ రెస్క్యూ ట్రైనింగ్ కార్యక్రమం

తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్ : స్థానిక శ్రీ వెంకటేశ్వర జంతుప్రదర్శనశాల నందు మద్రాస్ క్రొకోడైల్ బ్యాంక్ ట్రస్ట్ మరియు సంఘ్ మిత్ర ఆధ్వర్యంలో రెండు రోజులపాటు (శని, ఆదివారాలు) నిర్వహించిన స్నేక్ రెస్క్యూ శిక్షణ కార్యక్రమం ఆదివారం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాల నుండి సుమారు 50 మంది పాములు పట్టే నైపుణ్యం గల వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మద్రాస్ క్రొకోడైల్ బ్యాంక్ ట్రస్ట్ ప్రాజెక్ట్ లీడ్ జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. పాములను ఎలా రెస్క్యూ చేయాలి, వాటి మెలకువలు గురించి వివరంగా తెలియజేశారు. మనం నివసించే ప్రదేశాలలో ఎన్ని రకాల పాములు ఉన్నాయి,అందులో ఎన్ని పాములు విషం కలిగి ఉంటాయి,ఎన్ని పాములు విషం లేనివి ఉన్నాయి? వాటి గురించి వివరించారు. ఆ




పాములు మనుషులు నివసించే ప్రదేశంలోకి వస్తే ఏమి చేయాలి? తెలిసిన వెంటనే ఆ విషయాన్ని ఎవరికి సమాచారం ఇవ్వాలి? వాటిని ఎలా రెస్క్యూ చేయాలి? చేసిన తరువాత పట్టుకున్న పాములను ఎక్కడ విడిచి పెట్టాలి అన్న అంశాలపై కూలంకషంగా వివరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న రెస్క్యూ టీం సభ్యులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జూ పార్క్ క్యూరేటర్ సి. సెల్వం,జూ పార్క్ ఏసిఎఫ్ సిహెచ్. నాగభూషణం, అసిస్టెంట్ క్యూరేటర్ జగదీష్ చంద్ర ప్రసాద్,సంఘ్ మిత్ర అనిమల్ ఫౌండేషన్ నుండి మహమ్మద్,అలాగే జూపార్క్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకృష్ణదేవరాయలు లేక్‌గా కాజూరు చెరువు అభివృద్ధి

**- కాపు భవన్ నిర్మాణానికి కృషి, రూ.50లక్షలు విరాళం ప్రకటించిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**
**- నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నగరంలోని కాజూరు చెరువులో శ్రీకృష్ణదేవరాయలు లేక్‌గా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. శ్రీకృష్ణదేవరాయలు 555వ జయంతి వేడుకలు ఆదివారం చిత్తూరులో ఘనంగా నిర్వహించారు. కాపు సంఘం, బలిజ అభ్యుదయ సేవా సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి చిత్తూరు నాగయ్య కళాక్షేత్రం వద్దనున్న శ్రీకృష్ణదేవరాయలు విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచం మెచ్చిన నాయకుడు శ్రీకృష్ణదేవరాయలు జయంతి వేడుకలు చిత్తూరులో ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. బలిజ సంఘాల కోరిక మేరకు చిత్తూరులోని కాజూరు చెరువును శ్రీకృష్ణదేవరాయలు లేక్‌గా నామకరణం చేయడమే కాకుండా వాకింగ్ ట్రాక్, పార్కులు అభివృద్ధి చేస్తామన్నారు. విశేష సేవలందించిన నాయకుల విగ్రహాలను చెరువు చుట్టూ ఏర్పాటు చేసి ట్యాంక్ బండ్ తరహాలో అభివృద్ధి చేస్తామన్నారు. కాపు భవన్ నిర్మాణానికి కృషి చేస్తామని, కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తన విరాళంగా రూ.50 లక్షలు ఇస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్యే ఎఎస్ మనోహర్, నాయకులు బద్రీనారాయణ, కాజూరు బాలాజీ, ఆరణి కవిత, బలిజ అభ్యుదయ సేవా సంఘం నాయకులు రామదాసు, రెడ్డప్ప, పూల చందు, కాజూరు రాజేష్, రెడ్డిగుంట కిషోర్, కోలా కిరణ్, కటారి సతీష్, టిక్కి రాయల్, దేవినేని యశ్వంత్, యం. ఆర్. మౌళి, ఏకే శరవణ, ఏకే వేణు, పూర్ణ, భాను, సర్పంచ్ మునిరత్నం, సింధు, రూప్ కుమార్, గౌతమ్, వసంత్ కుమార్, రాయల్ వాటర్ సురేష్, హరీష్, బారీ సంఖ్యలో బలిజ సోదరులు, తెదేపా, జనసేన, భాజపా నాయకులు పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ ఎమ్మెల్యే గురుజాల జగన్ మోహన్ ఆదివారం నియోజకవర్గంలోని పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చిత్తూరు రూరల్ మండలం దిగువమాసాపల్లి వద్ద ఏర్పాటుచేసిన డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, తెదేపా సీనియర్ నాయకులు చంద్ర ప్రకాష్, శశికర్ బాబు, రఘు, మోహన్‌రాజ్, జగదీశ్వర్ నాయుడు, మేసక్, సంఘాల నాయకులు మునస్వామి, ధనంజయరావ్, దామోదరం, పార్థసారథి, స్థానికులు, ఉమ్మడి పార్టీ నాయకులు పాల్గొన్నారు. చిత్తూరు నగర పరిధిలో మెకానిక్ మైదానం వద్ద ఇండోర్ షెటిల్ కోర్టును ఎమ్మెల్యే గురజాల జగన్ మో హన్ ప్రారంభించారు. నాయకులతో కలిసి కాసేపు సరదాగా షెటిల్ ఆడారు. ఆదివారం మధ్యాహ్నం ఉయ్యాలచింత గ్రామంలోని వినాయక స్వామి ఆలయం మొదటి వార్షికోత్సవ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.







# మంత్రి నారా లోకేష్‌కు ఎంపీ దగ్గుమళ్ళ స్వాగతం



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** నెల్లూరు జిల్లా పర్యటన నిమిత్త రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్ర విద్యాశాఖ,ఐటి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఆర్టీజీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబుకి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు సాదర స్వాగతం పలికారు.

# నేడు డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** నేడు డయల్ యువర్ కమిషనర్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఫిబ్రవరి 17వ తేది సోమవారం ఉదయం 9:30 గంటల నుండి 10:30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం, అదేవిధంగా అర్జీలు, ఫిర్యాదులు ఇచ్చే వారి కోసం ఉదయం 10:30 నుండి "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం జరుగుతుందన్నారు. పోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య తెలియజేశారు. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

# శ్రీవారిని దర్శించుకున్న ఐశ్వర్య రజనీకాంత్



తిరుమల, మేజర్‌న్యూస్: తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఐశ్వర్య రజినీకాంత్ దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుమారుడు లింగాతో కలసి స్వామి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకు న్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండలంలో వేదపండితులు వేద ఆశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

# కొండచిలువ హల్‌చల్

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ వడ్డీ ఇండ్లు, సుభాష్ చంద్రబోస్ ఇంటి వద్ద కొండచిలువ పాము రావడం జరిగింది. ఇంటి యజమాని రామిశెట్టి రాజశేఖర్ అటవీ శాఖ అధికారులకు తెలియజేయడంతో, వారు వెంటనే స్పందించి దానిని పట్టుకోవడం జరిగినది. అటవీ శాఖ రేంజర్ స్నేక్ కేచర్ శ్రీకాంత్ కి, వారి సిబ్బందికి మా కుటుంబం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.



# శ్రీకాళహస్తిలో ఘనంగా శ్రీకృష్ణదేవరాయలు జయంతి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీ కృష్ణదేవరాయలు జయంతి సందర్భంగా శ్రీకాళహస్తి బలిజ సోదరులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు, అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి పసుపులేటి నవీన్ కుమార్ మాట్లాడుతూ ఒక మరుపురాని భారత దేశ చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు దేశభాషలందు తెలుగు లెస్స అని తెలుగు భాషకు గొప్ప పేరు తెచ్చిన మహనీయుడు. తెలుగు కవులు ఎనిమిది మందికి తన ఆస్థానంలో చోటు ఇచ్చి అష్ట దిగ్గజాలుగా కీర్తించారు. హిందూ ధర్మ రక్షణ కోసం ఎన్నో ఆలయాలను నిర్మించారు. సాగునీరు తాగునీరు కోసం ఎన్నో చెరువులు తవ్వించారు. వజ్రాలు వైడూర్యాలు రాశులుగా పోసి కృష్ణదేవరాయల సామ్రాజ్యంలో అమ్మినారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాధారంగ మిత్ర మండలి నియోజవర్గ ఇంచార్జ్ సిద్ధులుగారి ప్రసాద్, మాట్లాడుతూ శ్రీకృష్ణ పరిపాలన గురించి రాజ్యాంగ పరిపాలన గురించి గొప్పగా చెప్పడం జరిగినది. గొప్పగా ఆయన చేసినటువంటి కార్యక్రమాల గురించి తెలియజేయడం జరిగింది. బలిజ నాయకులు ఉప్పకృష్ణయ్య మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయల యొక్క రాజనీతి రాజ ధర్మము జనాలుక ఆయన చేసినటువంటి మేలు గురించి తెలిపారు.



## శ్రీ ధన్వంతరి, మహాలక్ష్మీ హెూమం వల్ల అందరికీ శుభాలే



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శ్రీ ధన్వంతరి, మహాలక్ష్మీ హెూమంతో అందరికి సంతోషం కలుగుతుందని పరిహార సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ చక్రవర్తి అన్నారు. తిరుపతి ఇందిరా మైదానంలో ఆదివారం పరిహార సేవ ఫౌండేషన్ ఆద్వర్యంలో టిటిడి వారి సౌజన్యంతో శ్రీ ధన్వంతరి, మహా లక్ష్మీ హెూమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ప్రజలందరికి ఆరోగ్యము, ఐశ్వర్యము కలగాలని పరిహార సేవ ఫౌండేషన్ దశమ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ ధన్వంతరి, శ్రీ మహాలక్ష్మీ విగ్రహాలను ప్రతిష్టించి, హెూమ క్రతువును నిర్వహించడం జరిగిందన్నారు. ఈ హెూమ కార్యక్రమంలో ప్రజలు పాల్గొనడంతో బాటు తిరుపతి ఎంపి డాక్టర్ మద్దిల గురుమూర్తి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మబ్బు దేవనారాయణ రెడ్డి (పెద్దబ్బా), మాజీ డిసిసిబి చైర్మెన్ ఆమస రాజశేకర్ రెడ్డి, వైష్ణవి హాస్పిటల్ అధినేత డాక్టర్ మునిశేకర్ యాదవ్, తిరుచానూరు వారహి పీఠం నిర్వహాకులు స్వామిజి రుద్రస్వామి, మునిసిపల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఎల్.వర్మ అతిధులుగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## భక్తిశ్రద్ధలతో శివమాల ధారణ



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని రాయల చెరువు కట్ట పైన ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామి నిర్వహిస్తున్న సురభి గో సంరక్షణ శాలలో ఆదివారం ఉదయం 50 మంది శివ భక్తులు ప్రతాప్ స్వామిచే శివ దీక్ష తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రతాప్ స్వామి మాట్లాడుతూ 11 రోజులు పాటు ఈ దీక్ష కొనసాగుతుందన్నారు ప్రతిరోజు ఈ గోశాలలో శివలింగానికి అభిషేకాలు పూజలు భజనలు ఉంటాయన్నారు. ఈనెల 27 వ తేదీ శివ దీక్ష విరమణ ఉంటుందన్నారు. ఓం నమశ్శివాయ పంచాక్షరీ మంత్రమును నియమ నిష్టలతో పటించిన భక్తజనులకు గ్రహ, నక్షత్ర దోషాలు మరియు సర్వపాపాలు పటాపంచలై ఆత్మ శుద్ధి అయ్యి జన్మ త రింపచేయను అన్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి

**- బండారుపల్లిలో విషాదఛాయలు**



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** బండారుపల్లి గ్రామానికి చెందిన మునిరత్నం శెట్టి మన సముద్రం చెరువులో పడి మృతి చెందారు. మునిరత్నం శెట్టి దహన క్రియలకు సింగరాయకొండలో బొమ్మలు పనిచేస్తున్న అదే గ్రామానికి చెందిన పక్క ఇంటివాసి రాజేష్ నాయుడు టూ వీలర్ పై వస్తు గూడూరు నాయుడుపేట సమీపంలో రోడ్డు ప్రమాద స్థలంలో అక్కడి కక్కడే మృతి చెందాడు. యానాది రెడ్డి మనమడు శేఖర్ స్వల్ప గాయాలతో గూడురు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. రాజేష్ నాయుడు మృతహదేహం కూడా అదే ఆసుపత్రిలో మార్చురీలో ఉన్నది. బండారుపల్లి గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

## అందరూ కలిసికట్టుగా మహాశివరాత్రిని జయప్రదం చేయండి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని సుద్దుగుంట నగరం చెరువు కట్ట కింద వెలసియుండు శ్రీ శిష్ట సౌందర్యవల్లి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి ఆలయమునందు 26/2/2025 తేది శివరాత్రి ఉత్సవం గ్రామస్తులు కమిటీ సభ్యులు అందరూ కలిసికట్టుగా మహాశివరాత్రి జయప్రదం చేయాలని ఆలయ కమిటీ అధ్యక్షులు కోదండపాణి మొదలియార్ తెలిపారు. ఆదివారం ఆలయంలో మహాశివరాత్రి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మహాశివరాత్రి సంబంధించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి రాజేందర్ రెడ్డి కమిటీ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఎస్ఈకు ఎంజీఎం అధినేతకు ఘన సన్మానం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ సురేంద్ర నాయుడు దంపతులను ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు ఘనంగా సన్మానించారు. తిరుపతి జిల్లా నారావారిపల్లె సమీప గ్రామం కూచివారిపల్లెకు చెందిన సురేంద్రనాయుడు తిరుపతి జిల్లా విద్యుత్తు శాఖ ఏస్ఈగా ఉన్నారు. సురేంద్ర నాయుడు దంపతులకు శ్రీకాళహస్తీశ్వర జ్ఞాన ప్రసన్నంబిక సమేత దర్శనార్థం విచ్చేశారు. వారికి హెూటల్ ఎంజీఎం గ్రాండ్‌లో బస చేశారు. ఈ సందర్భంగా ఎంజిఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు వారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం శ్రీకాళహస్తి స్వామి వారి బ్రహ్మోత్సవాలకు విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఏస్ ఈని ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో సురేంద్ర నాయుడు, ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు, ఏడి సుధాకర్, ఏ ఈ చెంచు కృష్ణయ్య, శ్రీకాళహస్తి విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# టీడీపీ - వైకాపాల మధ్య ప్రోటోకాల్ వివాదం



**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** వెంకటగిరిలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ప్రోటోకాల్ వివాదం రాజుకుంది. ఇటీవల వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలో నగరవనం పార్క్ ను ప్రారంభించిన టిడిపి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ప్రారంభించగా, ప్రారంభోత్సవ శిలాఫలకంపై ఎమ్మెల్యే, అధికారుల పేర్లు మినహా... మరెవ్వరి పేర్లు లేకపోవడంపై వైసిపి ఇంచార్జ్ నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి మండిపడ్డారు. తిరుపతి ఎంపీ గురుమూర్తి దళితులడనే, పేరు వేయకుండా అవమానించారంటూ అటవీశాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం కూటమి బలోపేతానికి కృషిచేసిన అటవీశాఖమంత్రి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేరు కూడా వేయలేదని, పవన్ కళ్యాణ్ పేరు లేకపోవడంపై జనసేనపార్టీ శ్రేణులు ఎందుకు ప్రశ్నించలేదని ప్రశ్నించారు. తిరుపతి ఎంపీ గురుమూర్తి పేరు లేకపోవడంపై ప్రివిలీజ్ కమిటీకి ఫిర్యాదు చేస్తామని, నాయకుల మౌకిక ఆదేశాలు పాటిస్తే అధికారులు ఇబ్బందులకు గురికాక తప్పదని హెచ్చరించారు.

## లెక్క తేలేనా...?



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** భవన నిర్మాణానికి రావాల్సిన లెక్క రాక చేసిన పని లెక్క తేలక మొండి గోడలతో గ్రామ సచివాయ భవనం దర్శనమిస్తుంది. కార్వేటినగరం మండలం డిఎం పుర గ్రామ సచివాలయం భవనం నిర్మాణ ఆసం పూర్తిగా ఉంది. 45 లక్షల రూపాయలతో నిధులతో పనులు చేపట్టి కొంతవరకు నిర్మాణ పూర్తిచేసి ఆపేశారు. దీంతో గ్రామ సచివాలయానికి సొంత భవనం వసతి కలగా మిగిలింది. వైయస్సార్ ప్రభుత్వం హయాంలో సకాలంలో నిధులు రాకపోవడంతో దీనికి కారణం తెలుస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సచివాలయ భవనం పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన విజయ్ కుమార్



**ఓజిలి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారాలోకేష్‌కు నాయు డు పేటలోని విన్నమాల జాతీయ రహదారి రింగ్ రోడ్డు వద్ద ఓజిలి తెలుగుదేశం పార్టీ మండల అధ్య క్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు మంత్రి నారా లోకేష్ ను తెలుగుపార్టీ నాయకులతో మర్యాద పూర్వకంగా కలిశారు.వెంకటచలం స్వర్ణభారత్ ట్రస్ట్ లో నిర్వహిస్తున్న మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు మనుమడి వివాహ రిసెప్షన్ వేడుకలకు హాజరయ్యేందుకు రేణిగుంట విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గన వెళ్తున్న క్రమంలో వినమాల వద్ద ఆయనను మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు, పాదర్తి ప్రకాష్ నాయుడు, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులురెడ్డి, మర్యాదపూర్వం కలిశారు. విజయ్ అన్న ఎలా ఉన్నావ్ అంటూ ఆప్యాయంగా పలకరించారు. ఓజిలి మండల పరిస్థితుల గురించి మంత్రి లోకేష్ అడిగి తెలుసుకు న్నారు. ఆయన వెంట టీడీపీ నాయకులు కార్యకర్తలుఉన్నారు.

## బీసీ కార్పొరేషన్‌లో 435 దరఖాస్తులు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** బీసీ కార్పొరేషన్ సంబంధించి 435 దరఖాస్తులు ఇచ్చినట్లు ఎంపీడీవో చంద్రమౌళి తెలిపారు. ఆలతూరు 17, అన్నూరు9, డీ ఎం పురం 43, ఈడిగ పల్లి 4, ఈది వారి పల్లి 4, ఎర్రమరాజు పల్లి 10, గాదంకి 13, గోపిశెట్టిపల్లి1, కార్వేటినగరం 122, కే పీ అగ్రహారం24, కత్తిరిపల్లి 29, కేశవ్ కుప్పం 18, కొల్లగుంట 13, కోటార వేడు 8, ఎల్ఆర్ పేట7, ఏం ఏం విలాసం 10, కేఎం పురం 19 ముక్కరవానిపల్లి 6, నిశం దుర్గం 1, ఆర్ కె వి బి పేట 23, సురేంద్ర నగర్ 24, విరాటపురం 1 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. వీటికి సంబంధించి త్వరలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## నేడు సద్దాం హుస్సేన్ కుటుంబ సభ్యులను పరామర్శించనున్న చల్లా బాబు

**పుంగనూరు మేజర్ న్యూస్:** రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ మైనార్టీ ఉపాధ్యక్షుడు సద్దాం హుస్సేన్ తల్లి స్వర్గస్థులయ్యారు టిడిపి పుంగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ చల రామచంద్రారెడ్డి సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించడానికి పుంగనూరు వస్తున్నట్లు టిడిపి నాయకులు తెలిపారుతెలుగుదేశం పార్టీ, కూటమి నాయకులు కార్యకర్తలు సోమవారంఉదయం 9.30 గంటలకు తిరుపతి రోడ్డు భగతసింగ్ కాలనీ వద్ద ఉన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సర్కిల్ వద్దకు చేరుకోవలసింధిగా వారు కోరారు.

## అబాకస్‌లో శ్రీకాళహస్తికి అవార్డులు పంట



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలో లిటిల్ మాస్టర్ అబాకస్ ఇన్స్టిట్యూట్ సంస్థ విద్యార్దులు, అంతర్జాతీయ స్థాయిలో ఘనమైన అవార్డులతో శ్రీకాళహస్తికి లిటిల్ మాస్టర్ అబాకస్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు కీర్తి ప్రతిష్టలు తీసుకురావడం జరిగింది. చెన్నైలో జరిగిన అంతర్జాతీయ అబాకస్ పోటీలలో అరుదైన ఘనతతో అత్యున్నతమైన మొదటి స్థానంలో 27, రెండవ స్థానంలో 4, మూడవ స్థానంలో ఒక్కరు, మొత్తం 32 మంది విద్యార్దులు గెలుపొంది ట్రోఫీలు పంట కురిపించారు. 26 వతేదీన రాసిన అబాకస్ పోటీ పరీక్షకు గాను ఫిబ్రవరి 14 వ తేదీన ఫలితాలు వెలువడడంతో రోజు ప్రైస్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం తల్లిదండ్రులు. పిల్లలు ముఖ్య అతిధులు మధ్య సమావేశం నిర్వహించడం జరిగింది. శ్రీకాళహస్తి ఎల్ఎం. ఎ ఇన్స్టిట్యూట్ లో జరిగిన 32 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో 27ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్, 5 చాంపియన్స్, ఒక్కటి టాపర్ రావడం జరిగింది, మొదటిస్థానం బహుమతులను అత్యధికంగా విద్యార్థులు గెలుచుకున్నారు. దీనికి సంబంధించి ఆదివారం విద్యార్దులకు బహుమతి పంపిణీ జరిగింది. ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్ గెలుపొందిన విద్యార్థులు మొదట లెవెల్ - దీపక్ సాయి, చందన్ కుమార్, మోనాలిక, మోక్షిత్, తుల్య శ్రీ, జ్ఞాన శ్రీ, కుమార్ తేజ్, విఖ్యాత్, నితిన్ నక్షత్ర. సెకండ్ లెవెల్ సమన్విక, దుర్గా శ్రావణి, మూడవ లెవెల్ లికిత, మిషాల్, బిలేజ్, భవదీప్, భావజ్ఞ, నందకిషోర్ దృభ జ్యోతి, రిత్విక్, యషిత చక్రి నందన, ప్రజ్వల్ నాలుగవ లెవెల్ - విష్ణు వల్లబ్, హేమేష్, యోగేశ్వరి ఐదవ లెవెల్ - చరిష్మా, ఏడవ లెవెల్ - హేమిష్, మనోజ్ కుమార్ గెలుపొందారు. ఈ సమావేశంలో విద్యార్దులు, తల్లిదండ్రులు. అతిధులు శ్రీకాళహస్తి బ్రాంచ్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, అకౌంటెంట్, శోభారాణి. లిటిల్ మాస్టర్స్ ఇనిస్ట్యూట్ చైర్మన్ ముని కుమార్ పాల్గొన్నారు. అబాకస్ సంస్థ నిర్వాహకురాలు మేనేజింగ్ డైరెక్టర్. చీఫ్ ట్రైనర్ ఆర్. దివ్య, తమ సంస్థ నుండి అత్యధికంగా మొదటి స్థానంలో గెలు పొందిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## కాపునాడు నియోజకవర్గ అధ్యక్షునికి ఎమ్మెల్యే ఆదిమూలం సత్కారం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** కాపునాడు సత్యవేడు నియోజకవర్గ అధ్యక్షునిగా ఎన్నికైన బాలను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఘనంగా సత్కరించారు. ఆదివారం ఉదయం పిచ్చాటూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉన్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ను కాపునాడు సత్యవేడు నియోజకవర్గ నూతన అధ్యక్షులు బాల మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బాలను ఎమ్మెల్యే ఆదిమూలం గజమాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే కాపునాడు అభ్యున్నతికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ డీ ఇలంగోవన్ రెడ్డి, కాపునాడు రాష్ట్ర కార్యదర్శి చిన్నా, టిడిపి నాయకులు పద్దు రాజు, బుజ్జి నాయుడు, రవి రెడ్డి, డిల్లీ బాబు, రజని తదితరులు పాల్గొన్నారు.





# నేడు తిరుపతికి రానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**ముందస్తు భద్రత ఏర్పాట్లపై సమీక్షించిన ఎస్పీ హర్ష వర్ధన్ రాజు, జెసి శుభం బన్సల్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆం.ప్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు నేడు తిరుపతి పట్టణం నందు టెంపుల్ కనెక్ట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ 2025 కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో ఏర్పాట్లలో ఎలాంటి అలసత్వం ఉండరాదని అధికారులను జెసి శుభం బన్సల్, ఎస్పి హర్ష వర్ధన్ రాజు సంయుక్తంగా పేర్కొన్నారు. ఆదివారం రాత్రి ఎవిఎల్ లో భాగంగా ముందస్తు భద్రత ఏర్పాట్లపై రేణిగుంట విమానాశ్రయం నందు ఎఎస్ఎల్ లో భాగంగా సమీక్షించిన ఎస్పీ, జెసి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం పర్యటన సందర్భంగా అందరూ అధికారులు అప్రమత్తంగా నిర్వహించాలి అని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ వారు స్పెషలిస్ట్ డాక్టర్లు ఏర్పాటు, సేఫ్ రూమ్ ఏర్పాటు, అధు నాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్, ఫైర్ సేఫ్టీ తదితరాల ఏర్పాటు పై విధు లు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బం దీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోలీస్ శాఖ తరపున బం దోబస్తు పక్కాగా ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యం సహించేది లేదని పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం జెసి, ఎస్పీ సిఎం సద స్సులో పాల్గొనే ఆశా కన్వెన్షన్ సెంటర్ ప్రాంతాలను పరిశీలించి అధి కారులకు పలు సూచనలు చేశారు. కన్వెన్షన్ సెంటర్ నందు తిరుపతి మున్సిపల్ కమిషనర్ మౌర్య తదితరులు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్పీ హేమంత్, ఏఎస్పీ లు శ్రీనివాస రావు, రవి మనోహరాచారి, ఆర్డీవో శ్రీకాళహస్తి భాను ప్రకాష్ రెడ్డి, డిఎంహెచ్ఓ బాలాజీ నాయక్, రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్ రవి ప్రభు, జిల్లా ఫైర్ అధికారి రమణయ్య, ఎయిర్పోర్ట్ అధికారులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా దాదాపు పది లక్షల రూపాయలు చెక్కులను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ ఆదివారం పంపిణీ చేశారు. 1.చెంచు హర్షిని 33,319 .2. ముసునూరు విజయ్ కుమార్ 2,00,000.3. సాయి కుమార్ 2. 56,116 4. ఘట్టమనేని కుమార్ నాయుడు 58,471. 5. జగదాభి నాగరాజు 36,976.6. కె మురళి 1,63,395.7. షాక్ అబ్దుల్ హఫీజ్ 55,250.8. టీ రామచంద్రయ్య 2,53,109 చెక్కులు అందించడం జరిగింది.



## శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణ స్వామి మహా కుంభాభిషేకం



**ఎస్ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** మండలంలోని దిగువ మంగుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణ స్వామి దేవాలయం లో మహా కుంభాభిషేక మహెూత్సవం శనివారం, ఆదివారం, సోవ వారం వరకు శ్రీకృష్ణ స్వామి విగ్రహ ప్రతిష్ట మహా కుంభాభిషేక నిర్వహిస్తారు అని దిగువ మంగుంట గ్రామస్తులు తెలిపారు ఈ మహా కుంభాభిషేక మహెూత్సవానికి చుట్టుపక్కల గ్రామస్తులు మహా కుంభాభిషేకంలో పాల్గొనాలని గ్రామస్తులు తెలిపారు ప్రతిరోజూ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణ దేవాలయం నందు ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహిస్తారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం ఏర్పాట్లు చేశారని గ్రామస్తులు తెలిపారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన మైనారిటీ పెద్దలు, మసీద్ ఇమామ్‌లు



**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరుకు చెందిన పలువురు మైనారిటీ పెద్దలు, మసీద్ ఇమాములు పలమనేర్ శాసనసభ్యులు అమర్నాథ రెడ్డిని ఆదివారం సాయంత్రం ఘనంగా సన్మానించారు. పలమనేరు పట్టణ, మండల ఖాజీగా ముఫ్తి షేక్ అబ్దుల్లాను నియమించినందుకు గాను స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. మైనారిటీల సంక్షేమానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు అన్ని అంశాల్లో అండగా నిలుస్తామని ఈ సందర్భంగా వారు ఆయనకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మజీద్ ఇమామ్ లు జుబేర్ అహ్మద్, సయ్యద్ అహ్మద్, అబ్దుల్ రహీంలతో పాటు జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖాజా పీర్, డాక్టర్ ఖలీల్, జుబేర్ షరీఫ్, జావీద్, ఫైజుల్లా, షఖీల్, అశ్రఫ్, టిడిపి నాయకులు కుట్టి, గిరి, నాగరాజు తదితరులు ఉన్నారు.

## బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయలు జయంతి

**పుంగనూరు మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని భీమ గాని పల్లి సర్కిల వద్ద గల శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద ఆదివారం ఉదయం బలిజ సంఘ సభ్యులు అందరూ కలిసి శ్రీకృష్ణదేవరాయల555 జయంతి సందర్భంగా కృష్ణదేవరాయ విగ్రహానికి పూలమాలవేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు అలాగే పట్టణంలోని ముడెప్ప సర్కిల్ వద్ద శ్రీకృష్ణదేవరాయ విగ్రహానికి పూలమాలవేసి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో నానబాల గణేష్, పూల త్యాగ రాజు, మధుసూదన్ రాయల్ ,ప్రకాష్, రమణ, నరేంద్ర గంగాధర్, రమణ, నరేష్ కుమార్, మోహన, ఆనంద్, యుగంధర్ పూల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# మహాశివరాత్రి దర్శనాలలో సామాన్య భక్తులకు ప్రాధాన్యత

**– సురుటుపల్లి ఆలయ కార్యనిర్వహణ అధికారి లత**

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో ప్రదోష క్షేత్రంగా వెలుగొందుతున్న శ్రీపల్లికొండేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించనున్న మహాశివరాత్రి వేడుకలలో స్వామి వారి దర్శనాల్లో సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇస్తామని ఆలయ కార్య నిర్వహణఅధికారి లత స్పష్ట చేశారు.ఆదివారం సురుటుపల్లి ఆలయ ఈఓ కార్యాలయంలో మహాశివరాత్రి ఏర్పాట్లు, దర్శనాలు, తీసుకున్న చర్యలపై ఆమె మీడియా సమావేశంలో వివరించారు. ఆలయంలో ఫిబ్రవరి 18వ తేదీ నుంచి 28వ తేదీ వరకు మహాశివరాత్రి ఉత్సవాలు జరుగుతుందన్నారు. శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. అయితే ఈసారి ఆలయంలో అంతరాలయ దర్శనాలను అనుమతించేది లేదన్నారు అదే సమయంలో సామాన్య భక్తులు సులువుగా దర్శించుకోవడానికి సర్వదర్శనానికి సంబంధించి రెండు అదనపు క్యూలైన్లను ఏర్పాటు చేశామన్నారు. దీంతోపాటు 50 రూపాయలు, వంద రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు ఉంటుందన్నారు.అలాగే శివరాత్రి మహెూత్సవంలో ఉదయం 9 గంటల నుంచి 11:30 వరకు మాత్రమే విఐపి దర్శనానికి అనుమతి ఇస్తామన్నారు.క్యూలైన్లలో భక్తులకు అవసరమైన తాగునీటిని సిబ్బంది ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఆలయ విద్యుత్ దీపాలంకరణ కోసం ఐదు లక్షలు,పుష్పాలంకరణ కోసం 9 లక్షల అరవై ఒక్క వేల రూపాయలు ఖర్చు చేస్తున్నట్టు ఆమె పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ధ్వజస్తంభం, బలిపీఠం, నందిమండపం పుష్పాలంకరణ ప్రత్యేకంగా నిలుస్తుంది అన్నారు. అలాగే రెండు లక్షల రూపాయలతో ఆలయానికి వివిధ వర్ణాలతో రంగులు వేశారు. దీంతోపాటు దేవాలయ మంగళ వాయిద్య సిబ్బందితోపాటు అదనంగా ఏడు మంది వాయిదా కళాకారులను రపిస్తున్నట్టు ఆమె చెప్పారు.అలాగే మహాశివరాత్రి వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో రావడం వల్ల ఇప్పుడున్న మరుగుదొడ్లతోపాటు ఆదనంగా మరో ఐదు తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఇదే కాకుండా ఆలయ ప్రాంగణాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా ట్యాంకర్లను ఏర్పాటు అవుతుందన్నారు. అంతరాలయ దర్శనాలు నిలిపి వేయడం వల్ల ధ్వజస్తంభం వద్ద ఉత్సవ మూర్తులను ఏర్పాటు చేసి అక్కడే కొబ్బరికాయలు కొట్టడానికి భక్తులకు సౌకర్యం కల్పిస్తామన్నారు.ఆలయంలో శివరాత్రి సందర్భంగా నాలుగు కాలాల పూజలు,ఉత్సవ మూర్తుల ఊరేగింపు,స్వామివార్లకు అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించడానికి ఇప్పుడున్న ఆలయ అర్చకులతో పాటు మరో 9 మందిని తాత్కాలికంగ రప్పిస్తున్నట్టు ఆమె వివరించారు.



**శివరాత్రి వేడుకల్లో అన్నదానాలు, ప్రసాదం, మజ్జిగ పంపిణీ:** ఆలయా నికి వచ్చే భక్తులకు అన్నదానం,ప్రసాద వినియోగం,మజ్జిగ పంపిణీ జరుగుతుందన్నారు.పలువురు దాతలు,శివ భక్తులు మూడు పూటలు అన్న ప్రసాదాలను పంపిణీ చేస్తాయన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా వేదిక,క్యూలైన్ ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసామన్నారు.

**సీసీ కెమెరాలు నిఘా నీడలో మహాశివరాత్రి వేడుకలు:** మహాశివరాత్రి పురస్కరించుకుని 26 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసామన్నారు. ఇది కాకుండా పార్కింగ్ స్థలంలో మరో మూడు సిసి కెమెరాలు ఏర్పాటు అయిందన్నారు.దీంతోపాటు భక్తులు సజావుగా స్వామివారిని దర్శించుకోవడానికి క్యూలైన్లను పర్యవేక్షించడానికి పోలీసులతోపాటు శ్రీసిటీ సెక్యూరిటీ 40 మంది,స్వచ్ఛంద వాలంటీర్లు మరో 30 మందిని నియమించామన్నారు. భద్రతాపరంగా ఎలాంటి రాజీ లేకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నట్టు ఆమె చెప్పారు.

**సాంస్కృతిక కార్యక్రమాలు:** మహాశివరాత్రిని పురస్కరించుకొని ఫిబ్రవరి 26వ తేదీన ఆలయంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతుందన్నారు.ఇందులో భాగంగా హరికథా కాలక్షేపం,పండరి భజనలు,కోలాటాలు,భరతనాట్యం తదితర కార్యక్రమాలతో పాటు చెన్నై జంబో వారి పాట కచేరి కార్యక్రమం కూడా ఉంటుందన్నారు. దీనికోసం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా వేదిక ఏర్పాటు చేశామన్నారు. మహాశివరాత్రి మహెూత్సవాల విజయవంతనికి అందరూ సహకరించాలి. మహాశివరాత్రి మహెూత్సవాల విజయవంతానికి అందరూ సహకరించాలని ఆలయ ఈవో లత కోరారు. ముఖ్యంగా స్థానిక ప్రజాప్రతినిధులు సహకారం అందించి 11 రోజులు పాటు కొనసాగనున్న శివరాత్రి వేడుకలను జయప్రదం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.





# మృతుల కుటుంబీకులను పరామర్శించిన ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** గంగవరం మండలం సరమట్లపల్లె గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాద మృతుల కుటుంబీకులను పలమనేరు శాసనసభ్యులు అమరనాథరెడ్డి ఆదివారం సాయంత్రం పరామర్శించారు. పెద్దపంజాణి మండలం శివాడి గ్రామానికి చెందిన ప్రదీప్(30) గంగవరం మండలం నాలుగు రోడ్ల నుంచి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తూండగా, హిమాచల్ ప్రదేశ్ కు చెందిన ఉమేష్ గురుంగ్ (30) తన బావమరిది అరుణ్ గురుంగ్ తో కలసి పుంగనూరు నుంచి ద్విచక్ర వాహనంపై ఎదురుగా వస్తూ సరమట్లపల్లి గ్రామ సమీపంలో ఎదురెదురుగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ప్రదీప్, ఉమేష్ గురుంగ్‌లు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. అరుణ్ గురుంగ్ తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో స్థానికులు సమాచారంతో పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి ప్రమాద బాధితులను తరలించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని ఘటనపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబీకులను ఆయన పరామర్శించారు. ఆయనతోపాటు స్థానిక టిడిపి నేతలు ఆసుపత్రి నాగరాజ్, ఏఎంసీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర నాయుడు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ ఘన స్వాగతం

(మొదటిపేజీ తరువాయి)

నాయకులు ఘన స్వాగతం పలికారు. మంత్రి నారా లోకేశ్‌కు కూటమి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘన



స్వాగతం పలికారు. మార్గమధ్యంలో తనని కలవడానికి వచ్చిన ప్రజలు, కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించిన నారా లోకేశ్ బాబు.వారి నుండి అర్జీలు స్వీకరించారు. సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన వెంకటాచలంకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశంపార్టీ యువ నాయకులు నెలవల రాజేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ, మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు, సిరసం బెట్టి విజయ్ భాస్కర్ రెడ్డి, గున్నం సేవా ట్రస్ట్ అధినేత తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి,రవీంద్రారెడ్డి, పాదర్తి ప్రకాష్ నాయుడు, పలు మండలాల నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు భారీగా పాల్గొన్నారు.

# విద్యాశాఖ మంత్రిని లోకేష్‌ని కలసిన ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మనవడు వివాహ రిసెప్షన్‌లో ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ విద్యాశాఖ మంత్రి లోకేష్‌ని కలిశారు. ఆదివారం స్వర్ణభారత్ ట్రస్ట్‌కు విచ్చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుని మర్యాద పూర్వకంగా కలసిన సన్మానించారు.



# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

### గురువులను సన్మానించిన విద్యార్థులు





**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** 40 సంవత్సరాల క్రితం చదివిన పాఠశాలలో తోటి విద్యార్థులను ఒక్కచోట చేర్చి సమావేశమై గురువులను సన్మానించిన సంఘటన వెదురుకుప్పం మండలం వెదురు కుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగినది. 1984-85వ సంవత్సరంనకు చెందిన పూర్వ విద్యార్థులు కలుసుకున్నారు. గత స్మృతులను నెమరు వేసుకున్నారు. గురువులు చెప్పిన మాటలను గుర్తుచేసుకున్నారు. మనం ఏస్థాయిలో ఉన్నా గురువులను మరవరాదన్న నీతిని తెలియ జేశారు. తమకు చదువు చెప్పిన గురువులను సన్మానించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సమావేశంలో పూర్వవిద్యార్థులు మాట్లాడారు. తన బాగోగులతో పాటు పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని నిర్ణయానికి వచ్చారు. తమకు తోచిన రీతిలో సహాయాన్ని పోగుచేసి పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల, ఉపాధ్యాయుల సౌకర్యార్థం 12డెస్కులను ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులకు వితరణగా అందజేశారు. సమావేశానికి ముందు తనతోటి చదివి అకాలపు మృతి చెందిన విద్యార్థులకు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. చదువు చెప్పిన గురువులు మృతి చెందారన్న వార్తవిని వారికి నివాళులర్పించారు. తదుపరి సరస్వతీ పూజను నిర్వహించారు. స్నేహితులందరూ ఒకే వేదిక పైకి వచ్చి పరిచయ కార్యక్రమాలు చేయడంతో గుర్తుకొస్తున్నా యన్న రీతిలో ఒకరినొకరు ఆప్యాయతగా పలకరించుకున్నారు. ఎప్పుడో 40 సంవత్సరాల క్రితం విడి పోయిన స్నేహితులు ఒక చోటకు చేరడం, ఒకరిని ఒకరు పలకరించు కోవడంతో ఆనందభాష్పాలతో కళ్ళు బరివెక్కాయి. ఇంతటి అపూర్వ కలయిక మనసును ప్రశాంతతను ఇచ్చిందన్న సంకేతంతో ఒకరినొకరు విడిచి వెళ్లి పోయారు.





# శభాష్.. తిరుపతి మహిళా పోలీసులు

**వృద్ధురాలిని కాపాడిన తిరుపతి మహిళా పోలీసులు**

**కుమారుడు, కోడలు తనవల్ల పడుతున్న గొడవలు తట్టుకోలేక బెంగళూరు నుండి తిరుపతికి వచ్చిన వృద్ధురాలు**

**తల్లిని కుమార్తెకు అప్పగించిన తిరుపతి మహిళా పోలీసులు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు ఈస్ట్ వెస్ట్ మహిళా రక్షక్ మహిళా పోలీస్ సిబ్బంది వారు తిరుపతి ఆర్టీసీ బస్టాండ్‌లో మూవింగ్ చేస్తున్న సమయంలో వాళ్లకు ఒక వృద్ధురాలు ఏడుస్తూ కనిపించింది. ఆ వృద్ధురాలిని మహి మహిళ పోలీస్ సిబ్బంది వారు ఆమెను విచారించగా తన పేరు రాజేశ్వరమ్మ వయసు 72 సంవత్సరములు, భర్త కె.వెంకట మునిశెట్టి, సుభాష్ నగర్, మూలస్థానమ్మ అమ్మవారి టెంపుల్ తిరుపతి అని చెప్పింది. తన కుమారుడు బెంగళూరులో నివాసం ఉన్నందున గత కొంత కాలంగా వృద్ధురాలు కూడా బెంగళూరులోనే ఉండేది. అక్కడ ప్రతిరోజు తన కుమారుడు కోడలు తనపై గొడవ పడుతున్నారని అది భరించలేక ఆమె శనివారం ఉదయం బెంగళూరు నుండి తిరుపతికి వచ్చి ఎక్కడికి వెళ్లాలో ఏం చేయాలో తెలియక ఆర్టీసీ బస్టాండ్ నందు ఉన్నానని చెప్పింది.

తన కొడుకే ప్రతిరోజు ఇలా గొడవ పడుతున్నందుకు చాలా కష్టంగా ఉంది, వెళ్లి చనిపోవాలని ఏడుస్తూ చెప్పింది. అలా చెప్పగా వెంటనే మహిళ రక్షక్ వారు వృద్ధురాలికి ధైర్యం చెప్పి ఆమెను రక్షక్ మొబైల్ వెహికల్‌లో తీసుకొని అలిపిరి రోడ్డులో గల శ్రీ పద్మావతి వృద్ధాశ్రమంలో చేర్పించారు. ఆదివారం ఉదయం మహిళ రక్షక సిబ్బంది వృద్ధురాలి దగ్గర చిరునామా సేకరించి తన కుమార్తె అయినా సృజనకు రాజేశ్వరమ్మను అప్పగించారు. ఈ మంచి పని చేసిన ఈస్ట్ అండ్ వెస్ట్ మహిళా రక్షక్ మహిళా పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు, అభినందించారు.



# నారా లోకేష్‌ను కలిసిన పలువురు ప్రముఖులు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నెల్లూరు జిల్లా పర్యటన నిమిత్తం ఆదివారం ఉదయం10.54 గంటలకు రేణిగుంట విమానాశ్రయంకు చేరుకున్న రాష్ట్ర విద్యాశాఖ, ఐటి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఆర్టీజీ శాఖ మంత్రి నారా లోకేష్‌కి ఘన స్వాగతం లభించింది. తిరుపతి, చంద్రగిరి, నగరి, వెంటగిరి, సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి, పూతలపట్టు, సర్వేపల్లి శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నాని, గాలి భానుప్రకాష్ నాయుడు, కురుగొండ్ల రామకృష్ణ, నెలవలి విజయశ్రీ, బొజ్జల సుదీర్ రెడ్డి, మురళీ మోహన్, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, మాజీ ఎంఎల్‌ఏ సుగుణమ్మ, అడిషనల్ ఎస్పీ రవి మనోహర చారి, తిరుపతి డిప్యూటీ మేయర్ ఆర్‌సి.మునికృష్ణ, నరసింహ యాదవ్, కాళహస్తి ఆర్‌డిఓ భానుప్రకాష్ రెడ్డి, జిల్లా విద్యా శాఖాధికారి కెవిఎన్ కుమార్, రేణిగుంట తహసీల్దార్ సురేష్ బాబు, ప్రజాప్రతినిధులు, మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి రేణిగుంట విమానాశ్రయం నుండి నెల్లూరుకి రోడ్డు మార్గాన బయలు దేరి వెళ్ళారు.









జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116



# బోయకొండలో భక్తుల రద్దీ

**చౌడేపల్లి మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయం నందు ఆదివారం సెలవు రోజు కావడంతో ఆంధ్ర కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుంచిఅధిక సంఖ్యలో ఉదయం నుండి భక్తులు బారులు తీరారు భక్తులకు త్రాగినీరు తీర్థప్రసాదాలు అందరికీ అందేలా ఈవో ఏకాంబరం సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఆలయ ఈవో క్యూ లైన్ లందు పర్యవేక్షణ గుంపులు గుంపులు వెళ్లకుండా క్యూలైన్లు నందు ఒకరి తర్వాత ఒకరు వెళ్లి అమ్మవారిని దర్శించుకునేలా చర్యలు చేపట్టారు అమ్మవారిని అర్చకులు ప్రత్యేక అలంకరణలో దర్శనం కల్పించారు ఈ కార్యక్రమంలో వేద పండితులు గోవర్ధన్ అర్చకులు గంగిరెడ్డి సుధాకర్ కృష్ణప్ప దాము హరి ప్రసాద్ బాబు వశిష్ట రాజన్న చిన్న గంగిరెడ్డి చంద్ర ఆలయ సిబ్బంది రామనాథం సూరి మంజు సుధాకర్ రెడ్డి కృష్ణారెడ్డి ప్రకాష్ విజయ్ కుమార్ తాతయ్య మనీ చలపతి దొరస్వామి సుధాకర్ రమణ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నేడు కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహణ

## – చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్ మేజర్‌న్యూస్:** నేడు చిత్తూరు కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ను ఉ.9.30 గం.ల నుండి మ.1 గం.వరకు కలెక్టరేట్ లోని సమావేశపు మందిరం నందు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు ఉ.9 గం.కల్లా తప్పక హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారుదీని తో పాటు నియోజక వర్గ,మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నియోజక వర్గ, మండల స్థాయి అధికారులందరూ విధిగా హాజరుకావాలని ఆదేశించారు.

# ఓదుల పేట గ్రామంలో గంగమ్మ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ

**చౌడేపల్లి మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని చారాల పంచాయతీ ఓదుల పేట గ్రామంలో తిరుపతి తిరుమల దేవస్థానం వారి సహకారంతో గ్రామంలో గంగమ్మ ఆలయం విగ్రహ ప్రాణ ప్రతిష్ట ఆదివారం అత్యంత వైభవంగా గ్రామస్తుల సహకారంతో ఉదయం 5 గంటల నుండి గణపతి హెూమం చండీ హెూమం తో గంగమ్మ విగ్రహ ప్రాణ ప్రతిష్ట నిర్వహించారు తిరుపతి తిరుమల దేవస్థానం వారు పది లక్షల రూపాయలు ఆలయ నిర్మాణానికి అందించినట్లు అధికారులు తెలిపారు గ్రామంలో మాజీ ఎంపీటీసీ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో ఆలయాన్ని నిర్మించుకున్నామని తెలిపారు భక్తాదులకు తీర్థప్రసాదాలు మూడు రోజులు పాటు ఉచిత అన్నదానాన్ని నిర్వహించినట్లు తెలిపారు






# చిలమాను చేనులో ఉచిత వైద్య శిబిరం

**ఓజిలి, మేజర్‌న్యూస్:** మండల లోని చిలమాను చేను గ్రామంలో గూడూరు పట్టణానికి చెందిన సందీప్ ఆర్థో మైండ్ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ సందీప్ ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.సందీప్ ఆర్థో మైండ్ కేర్ హాస్పిటల్ సహకారంతో ఆదివారం జరిగిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా డాక్టర్ సందీప్ మాట్లాడుతూ పేదలకు వైద్య సేవలు అందించేందుకు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నా మని అన్నారు. ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. దీర్ఘకాలిక సీజనల్ వ్యాధులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యులు అవగాహన కలిగించారు. అనంతరం వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షించారు. ప్రతి నిత్యం క్యాంపులో ఏర్పాట్లు, పరీక్షలు, మందుల పంపిణీ కార్యక్రమాలు ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటూ క్యాంపు విజయ వంతానికి కృషి చేసిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.వైద్య శిబిరంలో పలు వ్యాధులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. బీపీ, షుగర్, ఈసీజీ, కిడ్నీ, లివర్ పరీక్షలు నిర్వహించారు. ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నారు.



# వికసిత్ భారత్ ఏ2024 వైపు ప్రయాణం

## – ఎస్వీయూలో ఘనంగా ముగిసిన అంతర్జాతీయ సదస్సు




**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** విశ్వ గురువుగా అభివృద్ధి చెందుతున్న భారతదేశం చూసి ప్రతి ఒక్కరూ గర్వించాలని వక్తలు పేర్కొన్నారు. ఎస్వీయూలో మూడు రోజుల పాటు రాజనీతి శాస్త్ర, ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగం, పూర్వ విద్యార్థుల సంయుక్త ఆధ్వర్యంలో ఆచార్య బివి. మురళీధర్ అధ్యక్షతన“ విశ్వశక్తిగా అభివృద్ధి చెందుతున్న భారతదేశం: వికసిత్ భారత్ ఏ2024 వైపు ప్రయాణం” అనే అంశంపై అంతర్జాతీయ సదస్సు ముగింపు సమావేశం శ్రీనివాస ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య వక్తగా విచ్చేసిన ప్రొఫెసర్ జి. కుప్పురం, మసిండే ములిరో శాస్త్ర సాంకేతిక విశ్వవిద్యాలయం, కకమెగా, కెన్యా, మాట్లాడుతూ భారతదేశంలోని యువత, వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బంది రాజకీయాలకు అతీతంగా కాలానుగుణంగా మార్పు చెందుతున్న శాస్త్ర సాంకేతిక అభివృద్ధికి అనుగుణంగా నైపుణ్యాలు సాధించి శక్తి వంచన లేకుండా పనిచేస్తే, ప్రపంచంలోనే అత్యధిక మానవ వనరులు కలిగిన భారతదేశం 2047లోగా వికసిత్ భారత్ గా అవిర్భవించడం కష్టసాధ్యమేమికాదని అన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, రిజిస్ట్రార్‌ఆచార్య డిఎమ్. మమత, మాట్లాడుతూ భారత దేశం వికసిత్ భారత్ వైపు పరివర్తన చెందడానికి శాస్త్ర సాంకేతికత ఉత్ప్రేరకంగా ఉంటుందని, ఈ పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఎదుర్కొంటున్న సమస్యలకు సాధనాలు సంస్కరణల ద్వారా పరిష్కార మార్గాలను కనుగొంటూ ముందుకు సాగితే వ్యవసాయం, ఆరోగ్యం, విద్యా, పర్యావరణ, ఆర్థిక సామాజిక అభివృద్ధికి కీలకంగా మారగలదని తెలిపారు. ఆన్ లైన్ లో మరో ప్రత్యేక అతిథి యుఎస్ఏ నుంచి శామ్యూల్ డడాల మాట్లాడుతూ కృత్రిమ మేథ, డిజిటల్ పరివర్తనతో ఆరోగ్యం, విద్య, వైద్య, రంగానికి అనుసంధానం చేసినట్లయితే, వాటి పని సామర్థ్యాన్ని మెరుగుపరచవచ్చని అన్నారు. సాధ్యమైనంత త్వరగా డీప్ సీ లాంటి సాంకేతికతను మెరుగుపరచటంలో భారత దేశంలో మేధావులకు కొదవలేదని, ఈ దిశగా ప్రభుత్వాలు సహాయ సహకారాలు అందిస్తే వికసిత్ భారత్ లక్ష్యం నెరవేరగలదని తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. గౌరవ అతిథిగా గుల్లాబ్ మీర్ రెహ్మాన్, పారిస్, ఫ్రాన్స్ నుంచి వర్చ్యువల్ విధానంలో మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగిన భారతదేశంలో ప్రాథమిక విద్యా స్థాయి నుంచి ఉన్నత సాంకేతిక విద్యా భోధనా పద్ధతుల్లో లోపాలను సవరించి ప్రపంచ ప్రామాణిక నపుణ్యాలను మెరుగు పరచడం ద్వారా వికసిత్ భారత్ నిర్దేశించిన లక్ష్యాలను అందుకోగలదని తెలిపారు. సదస్సు కన్వీనర్ ఆచార్య బివి. మురళీధర్ మాట్లాడుతూ ఈ అంశం పై ప్రపంచములో వివిధ దేశాల వక్తలు చేసిన లోతైన చర్చలు, సమాచారా ఆలోచనల మార్పిడి ద్వారా భవిష్యత్తులో వికసిత్ భారత్ గా అభివృద్ధి చెందడానికి ఒక అసాధారణ వేదికగా మారిందని తెలిపారు. చివరిగా సదస్సును విజయవంతం చేయడంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో డా. సిఎల్. చెన్నా రెడ్డి, డా. ఐ. ఎస్. కిషోర్, డా. శ్రీరాములు, డా. వెంకటేశులు రెడ్డి, డా. మల్లిఖార్జున, ప్రతినిధులు, విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# “పేదల బడ్జెట్ కాదు – ఇది కార్పొరేట్ల బడ్జెట్”

## – వామ పక్ష నాయకులు ఆవేదన



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి ఒకటో తేదీన ప్రవేశపెట్టిన బడ్జెట్ “పేదల బడ్జెట్ కాదని ం ఇదికార్పొరేట్లబడ్జెట్”అనిసామాన్య మధ్య తరగతి ప్రజలకు ఏ విధంగా ఏమాత్రం ఉపయోగపడేగా లేదని సి.పి.ఎం. పార్టీ శాఖ కార్యదర్శి జోగి.శివకుమార్, సి.పి.ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.హెచ్.ప్రభాకర్, సి.పి.ఎం. సీనియర్ నాయకులు టి.వెంకటరామిరెడ్డి, సి.పి.ఐ నాయకులు ఎస్.కె.కాలేషా తీవ్రంగా విమర్శించారు.గూడూరు మాయాబజారులోని సి.పి.ఎం కార్యాలయంలో ఆదివారం వామపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం జోగి.శివకుమార్ అధ్యక్షతన జరిగింది. నాయకులు మాట్లాడుతూ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మొదటి నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రవేశపెట్టిన బడ్జెట్లో అన్యాయం చేస్తూనే ఉందని ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్ రెడ్డి.కూడా ఈ బడ్జెట్ పై మాట్లాడకపోవడం అత్యంత దారుణమని వారు అన్నారు. రైతులకు ఏమాత్రం సబ్సిడీ లేకుండా పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకుండా ‘ఇన్ పుట్’ కల్పించకపోవడం దారుణమని, అలాగే ఖనిజ సంపద కార్పొరేట్లకు అప్పగించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తూ ఉందని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్య, వైద్యంతో పాటు వ్యవసాయ రంగానికి తీరనిఅన్యాయం చేయడం జరిగిందని, ఉపాధి హామీని నీరుగారుస్తున్నారని, ఈ బడ్జెట్ పై కరపత్రాలు వేయించి ప్రజల్లోకి తీసుకెళ్ళి, చైతన్య పరచడంతో పాటు ఈ నెల 20వ గూడూరు పాత బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం జరుగుతుందని, ప్రజాసంఘాలు, అభిమానులు, సానుభూతిపరులు, ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఏకగ్రీవంగా రౌండ్ టేబుల్ సమావేశంలో వామపక్షాలు తీర్మానించారు.. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం. నాయకులు బి.వి. రమణయ్య,ఎస్.సురేష్, పుట్టా శంకరయ్య, పామంజి మణి,బి. చంద్రయ్య,ఆర్.శ్రీనివాసులు గుర్రం రమణయ్య, అడపాల ప్రసాద్, సీపిఐ నాయకులు జి.శశికుమార్, ఏంబేటి చంద్రయ్య, రమేష్ పాల్గొన్నారు.

# ఎన్డీఏ ప్రభుత్వానిది కార్పొరేట్ల భజన బడ్జెట్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారత ఎన్డీఏ ప్రభుత్వం కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు, పెత్తందారులకు లాభం చేకూర్చే విధంగా ఉందనీ, ఏమాత్రం ప్రజారంజకంగా లేదని శ్రీకాళహస్తి వామపక్ష నేతలు విమర్శించారు. శ్రీకాళహస్తి పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో ఆదివారం సిపిఎం, సిపిఐ, సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీలు ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, సిపిఐ ప్రాంతీయ కార్యదర్శి జనమాల గురవయ్య సంయుక్తంగా మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ లో మోడీ ప్రభుత్వం ప్రజల మౌలిక అవసరాలకు కేటాయింపులు తగ్గించి, సంపన్నులకు రాయితీలు పెంచి సామాన్య ప్రజలకు తీరని ద్రోహం చేసిందని మండిపడ్డారు. దేశంలో 200 మంది శతకోటీశ్వరులపై నాలుగు శాతం సంపద పన్ను ప్రవేశపెట్టాలనీ, కార్పొరేట్ పన్ను పెంచాలనీ, వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర హామీ కల్పించాలనీ, భీమా రంగంలో నూరు శాతం ఎఫ్ డిఐ ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 50 శాతం నిధులు పెంచాలనీ, ఆరోగ్యం, విద్యా రంగాలకు జిడిపిలో మూడు శాతం చొప్పున కేటాయించాలని కోరారు. ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఆహార సబ్సిడీని పెంచాలన్నారు, ఎస్సీ, ఎస్టీ రంగాలకు, మహిళా సంక్షేమానికీ, స్కీం వర్కర్ల గౌరవ వేతనంలో కేంద్రం వాటాను పెంచాలని సూచించారు. ప్రత్యామ్నాయ ప్రతిపాదనలతో పార్లమెంటులో ఫైనాన్స్ బిల్లును ఆమోదించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, దాసరి జనార్ధన్, పెనగడం గురవయ్య, కుమార్, వెలివేంద్రం, సిపిఐ నాయకులు రోడ్డా గోపి, శివకుమార్, న్యూ డెమోక్రసి నాయకులు తాలేటి రామచంద్ర, చందమామల కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

